بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلِّى عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ     وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 06.05.2016 (Telugu)

మనలను చుట్టు ముట్టిన చెడుల నుండి కూడ మనము రక్షణ పొందవలెను. అవి టి.వి, ఇంటర్నెట్ వంటి రూపాలో మన గృహాలలోకి ప్రవేశించాయి. మనము విశ్వాసంలో వృద్ధి చెందుటకు వాటినుండి మనలను మనము రక్షించుకోవడం తప్పనిసరి. అప్పుడే మనము పూలు, పండ్లు నిచ్చె చెట్టుకొమ్మల వలే భావించబడుదుము.

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 06.05.2016 తేదిన మస్జిద్ నుస్రత్ జహాఁ - డెన్మార్క్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

సుమారు 11 సంవత్సరాల తరువాత నేను ఇక్కడి పర్యటణకు వచ్చినాను, సమయం ఎలా గడిచినదో తెలయడం లేదు, ఎందరో బాలబాలికలు నేడు యవ్వనంలోకి అడుగిడినారు, మరికొందరు బాలబాలికలు తల్లిదండ్రులు అయి ఉండ వచ్చును. బహిరంగముగా కూడ అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌పై చాలా అనుగ్రహంను కురిపించినాడు. మస్జిద్ తోపాటు ఒక ప్రాంగణము, కార్యలయాలు, లైబ్రేరి మరియు ఇతర సౌకర్యాలను కూడ చేకూర్చుకున్నాము, అదే విధముగా మస్జిద్ ముందు తీసుకున్న గృహమును కూడ నూతన సౌకర్యాలతో అలంకరించుకోవడం జరిగినది. మిష్నరి నివాసం, అతిథుల నివాసం, ఒక పెద్ద ప్రాంగణం మొ॥నవి నిర్మించుకున్నాము. ఇవన్నియు అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే సాధించుకొన్నాము. మీ గృహాలలో సంఖ్య వృద్ధి చెందినందున, మీ ఆర్థిక వ్యవస్థలో వృద్ధి కల్గినందున అల్లాహ్ అనుగ్రహంతో బహిర్గతంగా జమాఅత్‌కు నిర్మాణ రూపంలో కూడ వృద్ధి లభించినది. నిశ్చయముగా మనము ఈ అనుగ్రహములపై అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకొనవలెను. ఆ కృతజ్ఞత ఏ విధముగా ఉండవలెను, ఆ కృతజ్ఞత మన నుండి ఏమి ఆశిస్తున్నదో ఇప్పుడు తెలుసుకుందాము.

మన ఆలోచనలను కూడ విశ్వాసుల ఆలోచనలకు అనుగుణంగా మార్చుకోవలెను, కేవలం బహిర్గతంగా కృతజ్ఞతలు తెలుపుచు లేదా కేవలం నోటితో అల్ హంద్ లిల్లాహ్ పలకడంతో మన భాధ్యత నెరవేరినదని సంతోషించకూడదు. మనము అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణంగా మన జీవితమును కొనసాగించుచున్నామా? మనము ఒక విశ్వాసవంతుని జీవితమును జీవించుచున్నామా?లేదా అని మనము గమనించుకుంటూ ఉండాలి. అల్లాహ్ తాలా మనకు లేదా మన తండ్రులకు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును ప్రసాధించెను. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం మాత్రమే, ఏదో తెలియని ఒక సత్కార్యము వలన అల్లాహ్ తాలా మనకు ఈ భాగ్యమును నొసంగెను. ఆ సత్కార్యములను కొనసాగించుట, తమ నడవడికలను పూర్వం కన్న ఉత్తమముగా ఉండునట్లు ఎప్పటికప్పుడు సరి చేసుకొనుటకు ప్రయత్నించాలి, అలా కాకుండ ఒకవేళ మన అడుగులు ముందుకు వెళ్ళకుండ నిలచినచో మన భావితరాలకు ధర్మము నుండి దూరం ఉండవలసిన పరిస్థితులు ఏర్పడునని, మరియు అల్లాహ్ తాలా ప్రత్యేక అనుగ్రహంతో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి నుండి అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ మరియు వారిని స్వీకరించుటను నుండి భావితరాలను దూరం చేసుకున్నవారము అగుదుము అని తప్పకుండా గుర్తుంచుకోవలెను. అహ్మదీ తల్లి దండ్రుల పిల్లలు ఒకవేళ ధర్మమునుండి దూరంగా వెళ్ళినచో వారికి వారి పూర్వికుల దు:ఆల ప్రతిఫలం లభించదు. అహ్మదీ పూర్వికులు తమ బైఅత్ నిబంధనలను నెరవేర్చి ఈ ప్రపంచము నుండి మరో ప్రపంచమునకు వెళ్ళిపోయిరి. వారి సంతానం కూడ బైఅత్ నిబంధనలను నెరవేర్చవలెనని ఆశించుచు వారు ఈ లోకంను వీడి వెళ్ళిపోయిరి. కావున బైఅత్ నిబంధనలను నెరవేర్చవలెనని మన పూర్వికులు మనతో ఆశించినట్లుగా నేడు మనము ఆ నిబంధనలను నెరవేర్చుచున్నామా? లేదా? అని ఆలోచించుకోవాలి. మరియు స్వయంగా బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిచో వారు కూడ మనము విశ్వాసంలో అభివృద్ధి చెందుచున్నామా? లేదా? మన ఆచరణలలో ఉత్తమమును సాదించామా? లేదా? ఒకవేళ అది కేవలం అహ్మదియ్యత్‌ను స్వీకరించవలెనన్న ఒక సమయపు ప్రేరణ మాత్రమేనా? అని పరీక్షించుకోవాలి. మన పాధములు అభివృద్ధి వైపు అడుగులు వేసినప్పుడే మనకు ప్రయోజనం చేకూరును.

మొత్తమును జమాఅత్‌లో ఉన్నటువంటి అనేక తత్వాలు గల వ్యక్తులందరు ఈ విషయాలవైపు దృష్టి సారించవలెను. నేడు వారందరికి స్వచ్ఛమైన ఇస్లాం భోదనలక నుగుణంగా ఆచరించుటకు ప్రయత్నించవలెను. తద్వారా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడి జమాఅత్‌లో చేరిన హక్కును నెరవేర్చవలెను.ప్రతి అహ్మది యువతి యువకులు కూడ తమ స్థితిగతులను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

గారి బోధనలకు అనుగుణంగా మార్చుకుంటున్నామా? లేదా? అని, బాల్యం నుండే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చు వివేకం ఉద్భవించు విధముగా మనము మన పిల్లలకు శిక్షణ ఇస్తున్నామా? లేదా?, మన ఆచరణలు ఇస్లాం బోధనలకు అనుగుణంగా ఉండి మన పిల్లలకు ఉదాహారణగా నిలుస్తున్నాయా?, మన నమాజ్, మన ఆరాధనలు మరియు మన ప్రతి పని అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సూచించిన విధముగా ఉన్నాయా? లేవా? అని స్వీయంగా పరీక్షించుకోవలెను. ఈ విషయాలలో పూర్తి అవగాహనకై, మనము పరిశీలించుకోవలసిన ఉత్తమ విధానములను గూర్చి హజ్రత్ మసిహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు మార్గదర్శనం చేసిరి. ఈ సంధర్భంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మన నుండి ఏమి ఆశించుచున్నారో వాటిలో నుండి కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌ను ఉద్దేశించి చాలా ఆవేధనతో ఈ విధముగా ఉపదేశించిరి: ఈ కష్టాల కడలి కాలంలో నలువైపుల అంధాకారం, మోసం, నిర్లక్ష్య ధోరణి వ్యాపించుచున్న వేళలో మన జమాఅత్ సభ్యులకు దైవభీతిని ఏర్పర్చుకోవలసిన అవసరం ఎంతైన గలదు. ప్రపంచ జనులస్థితి ఎంతగా దిగజారిపోయేననగా దేవుని ఘనతను, అతని హక్కును, అతని ఆదేశాలను పట్టించుకోవడమే మానివేసారు. తాము చెల్లించవలసిన హక్కులను చెల్లించడం లేదు, వారికి నిర్దేశించిన భాధ్యతలను నెరవేర్చడం లేదు. ప్రపంచము మరియు ప్రపంచ కార్యకలపాలలో హద్దులను మీరి మునిగిపోవుచున్నారు. ప్రపంచానికి కొద్దిగా నష్టం వాటిల్లడంను చూసి ధర్మన్నే వీడుచున్నారు. ధర్మమునకు దూరమైనను పర్వాలేదని, ప్రపంచమునకు నష్టం వాటిల్లకుండ కాపాడుటకు ప్రయత్నించుచున్నారు, ఇందుకొరకై అల్లాహ్ తాలా ఆదేశాలను తుంగలో తొక్కుచున్నారు. అత్యాశతో పరస్పరం పలకరించుకొనుచున్నారు. తుచ్ఛ కోరికల పోటిలో బలహీనులుగా నిలుచుచున్నారు. దేవుడు వారిని బలహీనులుగా ఉంచునంత వరకు వారు ఎలాంటి పాపములు తలపెట్టరు. ఒకవేళ వారు పాపములనుండి దూరం ఉన్నారంటే అది వారి పుణ్యస్వభావం వలన కాదు, కేవలం వారిలో దైర్యం లేనందుకే దూరంగా ఉన్నారు. కొన్నింటి భయం కూడ వారికి కలదు, కాని ఏనాడైతే వారి భయం తొలిగిపోవునో వారు పాపములు చేయుటలో పోటి పడుదురు. ఒకవేళ మనము నేటి కాలంలో అన్నిచోట్ల అన్వేషించినచో భక్తితో కూడిన దైవభీతి కనుమరుగు అయినదని, స్వచ్ఛమైన విశ్వాసం మాయమైనదని మనకు తెలియును, కేవలం నూతనోత్తేజం గల పవిత్ర ఖుర్ఆన్ ఒక్కటే ప్రపంచములో మిగిలినది. అల్లాహ్ తాలా తెల్పినట్లు “ఇన్నా నహను నజ్జల్‌న జ్జిక్‌రా, వ ఇన్నా లహూ లహాఫిజూన్” మరియు చాలా వరకు హదీసులు గలవు, మరియు వాటి శుభములు కూడ గలవు. కాని హృదయాలలో విశ్వాసం, ఆచరణయోగ్య స్థితిగతులు ఏమియు లేవు. అందువలనే అల్లాహ్ తాలా వారికి భిన్నంగా సజీవంగా (విశ్వాసం, ఆచరణాత్మకంగా) నుండు ఒక నూతన వర్గమును ఏర్పాటు చేయదలుచుకున్నాడు. ఇందు మూలంగా మేము పదే పదే తెల్పునది ఏమనగా దైవభీతిగల జీవితంను పొందుటకు ప్రయత్నించుము.

హుజూర్ అన్వర్ మరల ఇలా ప్రసంగించిరి: ఇతరులను ప్రక్కన పెట్టుము, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్‌లో చేరి వారి వర్గపు భాగసామ్యంను పొందినట్లుగా వాగ్దానం చేయు మనలో ఎందరు అల్లాహ్ తాలా ఆజ్ఞలను తమపై విధిగా భావించుకొనుచున్నారు.? నేను మానవులను, జిన్నాతులను కేవలం నా ఆరాధన కొరకే పుట్టించినానని అల్లాహ్ తాలా తెలుపుచున్నాడు. మనము మన ప్రపంచ పనులను మన ఆరాధనల కొరకు త్యాగం చేయుచున్నామా? లేక అందుకు భిన్నంగా మన ప్రపంచ పనుల కొరకు మనం మన ఆరాధనలను త్యాగం చేయుచున్నామా? ఆలోచించుకోవలెను. కొందరు ఒకవేళ సమయానికి అనుకూలంగా నమాజ్‌లు సల్పిన కూడ వారి గొంతులో నుండే ఆ నమాజ్ పదాలు ఉచ్ఛరించుటకు ప్రయత్నించు వారు కూడ ఉన్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించని వారి పరిస్థితిని వీడుము, మనలో కూడ ఇలాంటి వారు ఉన్నారు. అల్లాహ్ తాలా పరోపకార విధానమును అనుసరించుమని ఆదేశించగా వీరిలో అనేకులు తమ హక్కులను తీసుకోవడం గాకుండ ఇతరుల హక్కులను కూడ హరించుటకు ప్రయత్నించుచున్నారు. అంతేగాకా వీరిలో మరి కొందరు ప్రపంచ నష్టాన్ని భరించుటకు సిద్ధముగా లేకున్నను, ధార్మిక నష్టమును భరించుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉన్నారు. మనలో ఎంత మంది తమ కోపాన్ని హద్దులో ఉంచుకొనుచున్నారు, అధికులు చిన్న చిన్న విషయాలకే కోపతాపాలకు గురి అవుతుంటారు. ఒకవేళ ఇతర వర్గీయులు ఇలా ప్రవర్తించినచో మనము వారిని మూర్ఖులమని భావించెదము. కాని ఒకవేళ మనలో కూడ ఇలా ప్రవర్తించే వారు ఉన్నచో చాలా విఛారకరము. కావున ప్రతి ఒక్కరు తమ తమ స్థితిగతులను పరిశీలించుకోవలెను. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన విషయం “అల్లాహ్ తాలా సజీవంగా (విశ్వాసం, ఆచరణాత్మకంగా) నుండు ఒక నూతన వర్గమును ఏర్పాటు చేయదలుచుకున్నాడు.” ను ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. మనము కేవలం ఆ సజీవ వర్గంలో చేరుటకు మాత్రమే వారి బైఅత్ చేసినాము. అందువలనే వాటి హక్కులను నెరవేర్చుటకు ఎల్లప్పుడు మనవంతు కృషిని మనము చేయవలెను. తద్వార సజీవ వర్గములో మనము లెక్కింపబడుదుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి:

ఏ వ్యక్తి అయితే కేవలం అల్లాహ్ తాలాతో భయము నొంది అతని మార్గమును అన్వేషించుటకు ప్రయత్నించునో మరియు ఆ మార్గమును పొందుటకు దు:ఆలు చేయునో, అప్పుడు అల్లాహ్ తాలా తన చట్టం

ప్రకారం (అనగా ఎవరైతే మమ్ము సర్వంగా భావించి మా మార్గమును అన్వేషించెదరో వారికి మా మార్గమును చూపెదము) ప్రకారం స్వయంగా వారి చేయి పట్టుకొని వారికి మార్గమును చూపించడం జరుగుంతుంది. ఎప్పటి వరకు మానవుడు పావనమైన హృదయంతో, స్వచ్ఛత, సత్యతతో అన్ని ధర్మవిరుద్ధ మార్గలనుండి, నమ్మకాల నుండి పూర్తిగా దూరమై కేవలం అల్లాహ్ తాలా ఆస్థానంలోనే ఉపస్థితుడై వేడుకొనడో అప్పటి వరకు అతడు అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక సహాయ, సహాకరంలను పొందుటకు అర్హుడు కాడు. అల్లాహ్ తాలా నిర్లక్ష్యంగా ఉన్నాడని భావించుకొనకుము. అల్లాహ్ తాలా ఆకాశంపై అధిష్టుడైనను మానవ హృదయపు పాతళం వరకు అన్నింటిని పరీక్షిస్తూనే ఉన్నాడు. ఒకవేళ ఏదైన కోనలో ఏ విధమైన అన్యారాధన, అంధకార, దురాచారాపు ఆనవాళ్ళు కల్గియున్నను అతని దు:ఆలను, అతని ఆరాధనలను అతని ముఖంపైనే త్రిప్పికొట్టబడును. ఒకవేళ అతని హృదయం అన్నిరకాల మానవ కోరికలకు అతీతమై, అంధాకారముల నుండి పావనమై, పరిశుభ్రముగా ఉన్నచో, అతని కొరకు తన కరుణా ప్రపూర్ణమైన ద్వారాలు తెరుచుకొనును. మరియు అతనిని తన శరణంలోకి తీసుకొని అతని సంరక్షణ బాధ్యతలను కూడ స్వయంగ తానే చూసుకొనును. అందువలనే ఒక స్వచ్ఛమైన అహ్మదీయుడు అన్ని రకాల అన్యారాధనల, దురాచారముల నుండి తమ హృదయమును పావనంగా ఉంచుకోవలెను. మేము చాలా నిష్ఠతో, క్రమతప్పకుండా దు:ఆలు చేసినను మా దు:ఆలు స్వీకరించబడలేదని ఆవేధన చెందువారు ఒక్కసారి తమ హృదయములలో అన్యారాధపు, దురాచారపు ఆనవాళ్ళు ఎక్కడైన గుప్తంగా ఉన్నాయా అని, లేక అల్లాహ్ తాలా వారించు విషయాలను ఆచరించుచున్నామా? అని క్షుణ్ణంగా పరిశీలించుకోవలెను.

మరొకచోట దైవభీతిని కల్గించుట కొరకే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను స్థాపించినాడని తెలుపుచు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పసాగిరి: “అల్లాహ్ తాలా నేడు ప్రపంచానికి దైవభీతిని, పవిత్రతతో కూడిన జీవన ఉదాహారణను పరిచయం చేయుటకు నిశ్చయించుకున్నాడు. ఇందుకొరకే ఈ జమాఅత్‌ను అతడు స్థాపించినాడు.” కావున నేడు మనము మన స్థితిగతులు ఇతరులకు దైవభీతికి, పవిత్రతకు ఉదాహారణగా నిలుచుచున్నాయా? ఇతరులకు మనం ఆదర్శప్రాయంగా నిలుచుచున్నామా? లేదా అని పరిశీలించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. మరల తమ జమాఅత్ సభ్యులను ఏ స్థాయిలో చూడదలుచుకున్నాడో తెలుపుతు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పరి: “ ఈ జమాఅత్‌ను అల్లాహ్ తాలా స్వయంగా తన హస్తముల ద్వారనే స్థాపించినాడు. కాని అనేకులు కేవలం వారి ఉద్దేశమును దృష్టియందుంచుకొని మాత్రమే ఈ జమాఅత్‌లో చేరుటను మేము చూస్తున్నాము. పవిత్రత, దైవభీతి వారి లక్ష్యంగా కనిపించడం లేదు. కేవలం వారి స్వార్ధ ప్రయోజనాల కొరకే ఈ జమాఅత్‌లో చేరుతున్నారు. వారి ఉద్దేశములు వారికి లభించినచో ఉత్తమం, లేనిచో దేవుడు లేడు, ధర్మము లేదు. వదిలి పెట్టి వెళ్ళినచో తిరిగి విశ్వాసం పేరుకు కూడ కనిపించదు. కాని వీరికి భిన్నంగా ప్రవక్త (స) గారి అనుచర వర్గమును చూసినచో ఇలాంటి సంఘటణ ఎక్కడ కూడ చోటు చేసుకున్నట్లు మనకు కనిపించదు. వారు ఎప్పుడు ఇలా చేయలేదు, మన బైఅత్ కేవలం క్షమాపణలు కోరు బైఅత్ మాత్రమే. కాని అనుచర వర్గీయుల బైఅత్ మాత్రం తలలు నరకింప జేసుకొనే బైఅత్. వారికి వారి స్వాభిమానం, గౌరవంను గూర్చి ఎలాంటి ఆలోచనలు ఉండేవి కావు. ఎలాంటి కీర్తి ప్రతిష్ఠలను, అధికారాలను ఆశించలేదు. కేవలం ఇస్లాం కొరకు వారి ధనాన్ని, మానాన్ని, ప్రాణాన్ని, సమయాన్ని వెచ్చించుటకు సిద్దముగా ఉండేవారు. అధికారులు కూడ ఇటువైపు శ్రద్ధ చూపించవలెను.

మరల మన గుణగణాలలో ఉన్నతస్థాయిని, సత్కార్యములపై స్థిరపడుటను, చెడులను అంతమొందించుకొనుట వైపు అత్యంత ఆవేధనతో శ్రద్ధ చూపుతు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పరి: ఏవ్యక్తి అయితే తన పొరుగువారిలో తమ గుణగణాలతో మార్పును చూచునో ఆ వ్యక్తి ఒక అద్భుతంను చూచును, ఒక వ్యక్తి ఒక వర్గంలో చేరి ఆ వర్గపు గౌరవ మర్యాధలను పట్టించుకోకుండ ఆ వర్గమునకు వ్యతిరేకంగా నడుచుచున్నచో అతడు దేవునికి తప్పకుండ సమాధానం చెప్పుకోవలసి యుండును. ఎందుకనగా కేవలం అతడు ఒక్కడు మాత్రమే నాశనం కాకుండ తన దుష్ట ఆచరణల ద్వార ఇతరులను సత్యత, సన్మార్గాంపై నడవకుండ నాశనం చేయుచున్నాడు. కావున మీకు సామర్ధ్యం ఉన్నంత వరకు దేవునితో ప్రాధేయపడుచు అతని సహాయంను ఆర్జించుము. మరియు శక్తి సామార్ధ్యములను వెచ్చించి, ధైర్యంతో తమ బలహీనతను దూరం చేసుకొనుటకు ప్రయత్నించుము. ఎక్కడైతే నిరుత్సాహం కల్గునో అక్కడే స్వచ్ఛతతో, విశ్వాసంతో దేవుని ప్రార్దించుము. ఎందుకనగా స్వచ్ఛత విశ్వాసం నిండిన భక్తి శ్రద్దలతో దేవుని ముందు ప్రాధేయ పడినచో ఫలితము పొందకుండ తిరిగి రాలేదు. ఒకవేళ ఏ వ్యక్తి తనలోని సమానత్వం గల అణువుల కొరకు అనగా మరో వ్యక్తి కొరకు మానవత దృక్పధంను ప్రధర్శించడో అతడు లోభిఅనునది అక్షర సత్యం. ఒకవేళ నేను ప్రయోజనంను, లాభమును చేకూర్చు ఒక మార్గమును చూసినచో వెంటనే ఇతరులను కూడ పిలిచి వారికి ఆ మార్గమును గూర్చి తెలియ జేయుట నా కర్తవ్యం.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పిరి: కావున మనము మన ఉత్తమమైన మార్గములను అవలంభించుచు ప్రచార కర్తవ్యమును నిర్వహించవలసిన భాధ్యత కూడ మనపై గలదు. ప్రతి అహ్మదీయుడిపై ఈ భాధ్యత గలదు. ఇటు వైపు మనకు చాలా శ్రద్ధ చూపవలసి యున్నది. చివరికి ఒక సమయంకూడ వచ్చును, ప్రజలు తప్పకుండ మన మాటను విందురు. కాని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లు ఒకవేళ ఎవరు కూడ వినకున్నను

మనము మన భాధ్యతగా సందేశంను అందించుతు ఉండవలెను. కాని అందుకొరకు ముందుగా మనకు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లు వారి జమాఅత్ సభ్యులమైన మనము మన ఉత్తమమైన గుణగణాలను ప్రదర్శించుతు సందేశమును అందించవలెను. అప్పుడే ప్రజలు మనవైపు ఆసక్తిని కనబర్చెదరు.

మరల మన స్థితిగతులను మెరుగుపర్చుకొనుటకై ఉపదేశించుతు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: దైవవాణిలో తెల్పబడినట్లు "ఇల్లల్లజీన అలూ బిఇస్తఘ్‌బారి" ఇది గత్తరను గూర్చి అరబ్బీ భాషలో అవతరించిన దైవవాణి. నీ గృహములోకి వచ్చిన వారందరిని నేను రక్షించెదను, కాని ఎవరైతే తమకు తాము ఉన్నతమైన వారిగా భావించుకొందురో దీని అనువాదం హ(జత్ మసీహ్ మౌవూద్ (అ) పూర్తిగా వినయ విధేయతలను ప్రదర్శించని వారుగా చేసిరి, వారిపై ఈ వాగ్దానం నెరవేరదు. తప్పకుండా వారిని కాపాడవలసిన అవసరం అల్లాహ్ తాలాకు లేదు. మరల వారు (అ) ఇలా తెల్పిరి: అందుకే కిస్తియే నూహ్‌ను, పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించుమని, వాటికి అనుకూలంగా ఆచరించమని పదే పదే ఆదేశించడమైనది. మీరు మీ జాతి నుండి ఎంతవరకు శాపనార్ధముల్ని చివాట్లు పొందవలసి యుండెనో పొందినారు. కాని ఆ శాపనార్ధములను, చివాట్లను తీసుకొని దేవుని సన్నిదిలో నీ వ్యవహారంను చక్కదిద్దుకోననిచో మరియు అతని అనుగ్రహంను, కరుణను పొందనిచో ఎన్ని కష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చునో తెలియదు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పిరి: కావున వీటన్నింటిని పరిశీలించుకోవలసి యున్నది. నూతన అహ్మదీయులైన, లేకా పురాతన అహ్మదీయులైన హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించిన తరువాత ఏనాటి వరకు మనము మన ఆచరణాత్మక జీవితంలో మార్పును సాధించలేమో అనాటి వరకు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరినవారికి లభించే శుభములను, అనుగ్రహములను మనము పొందలేము. మరియు మనము దేవుని రక్షణ పరిధిలోకి కూడ చేరుకోలేము. ప్రతి ఒక్కరు నేను ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యత నిచ్చెదను అని వాగ్దానం చేసినారు. ఖుద్దాముల్ అహ్మదియ్యలో కూడ, అన్సారుల్లాహ్‌లో కూడ, లజ్‌నా ఇమామల్లాహ్‌లో కూడ ఈ వాగ్దానంను చేయించెదరు. జమాఅత్‌లో కూడ బైఅత్ సందర్భమున ఈ వాగ్దానంను చేయించబడుతుంది. కావున మనపై గల భాధ్యతలను, అధికారులపై గల భాధ్యతలను, సాధరణ అహ్మదీయులపై గల భాధ్యతలను నెరవేర్చుకొనుచు, చేసిన వాగ్దానాలను కాపాడుకొనుటకు మరియు కర్తవ్యనిర్వాహణను నెరవేర్చుటకు ప్రయత్నిస్తు అహ్మదియ్యత్ యొక్క వాస్తవ రూపంను ఆదర్శప్రాయంగా చూపినచో మరియు మన ప్రవర్తనలు ఇతరులకు భంగం కల్గించకుండ ఉన్నచో మన విశ్వాసపు వృక్షం పటిష్ఠమైన వేర్లు, కొమ్మలపై నిలబడినదని అర్థం.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పిరి: మనలో వినయ విధేయతను అలవర్చుకోవలసిన అవసరం ఎంతైన గలదు. ఎందుకనగా దాని ద్వారనే మనము మన వ్యక్తిత్వంను త్యాగంచేయు సామర్ధ్యంను పొందగలము. మనము మన విశ్వాసంలో కూడ వృద్ధి చెందగలము. మనలను చుట్టు ముట్టిన చెడుల నుండి కూడ మనము రక్షణ పొందగలము. అవి టి.వి, ఇంటర్నెట్ వంటి రూపంలో మన గృహాలలో కూడ ప్రవేశించినాయి. మనము విశ్వాసంలో వృద్ధి చెందదలచినచో వాటినుండి రక్షించుకోవడం తప్పనిసరి. అప్పుడే మనము పూలు, పండ్లు నిచ్చె చెట్టుకొమ్మల వలె భావించబడుదుము. అప్పుడే మనము అల్లాహ్ తాలా అనుగ్రహంతో మనలను, మన సంతానంను ఇరులోకాలకు అర్హులముగా తీర్చి దిద్దుకోగలము. ఒక సందర్భములో హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ జమాఅత్ యొక్క భవిశ్యత్తును గూర్చి తెలుపుచు ఇట్లనిరి: ఈ కాలంలో కూడ ఆధ్యాత్మిక యుద్దాలే కొనసాగును. షైతాన్‌తో యుద్ధము ప్రారంభమైనది. షైతాన్ తన ఆయుధాలను, సామాగ్రిని తీసుకొని ఇస్లాం కోటపైకి ధాడి చేయుటకు సంసిద్ధమైనది. ఇస్లాంను ఓడించాలని అది ప్రయత్నించుచున్నది. కాని షైతాన్‌తో జరుగే ఈ చివరి యుద్ధములో షైతాన్‌ను ఎల్లప్పటికి ఓడించుటకు అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను స్థాపించెను.

అల్లాహ్ తాలా మనకు మన విశ్వాసాన్ని పటిష్ఠం చేసుకొను శక్తినిచ్చునుగాకా! అతని ఆజ్ఞానుసారం నడుచుకొంటు అతని ప్రీతిని పొందువారమగుదుము గాకా! హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన బైఅత్ హక్కును కూడ నెరవేర్చుకునే భాగ్యమును ప్రసాధించునుగాకా! మన ఆచరణల ద్వారా ప్రపంచానికి సన్మార్గామును చూపువారిగా చేయునుగాకా! అల్లాహ్ తాలా మనకు చేసిన ఉపకారములకు వాస్తవంగా కృతజ్ఞతలు తెలుపువారలము అగుదుము గాకా! అల్లాహ్ తాలా మనకు ఈ భాగ్యమును నొసంగును గాకా! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................